# పంటలు దుమ్ము పాలు



పంటపొలంలో మొలకపై పడిన దుమ్మును చూపిస్తున్న రైతు వెంకటేశ్ గౌడ్

- క్రషర్ మిషన్ల దుమ్ముతో పంట నష్టం
- గిర్మాపూర్ రైతుల ఆవేదన
- నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని ఆరోపణ

మేడ్చల్, డిసెంబరు 21 : రైతుల బతుకు పోరాటం వ్యాపారులకు చెలగాటంగా మారింది.ఆరుగాలం పడిన కష్టం దుమ్ములో కొట్టుకుపోతుంది. ఏండ్ల నాటి నుంచి భూమిని నమ్ముకుని బతుకుతున్న అన్నదాతల బతుకుల్లో క్రషర్ మిషన్లు దుమ్మెత్తిపోస్తున్నాయి. గొంతు పెగుల్చుకొని అరుస్తున్నా, పంటను కోల్పోతున్నామని రోధిస్తున్నా బడా వ్యాపారులను ఏమి చేయలేని పరిస్థితి. పోరాటం చేయలేక నమ్ముకున్న భూమిని వదిలేయాల్సిన దుస్థితి హలధారికి ఏర్పడింది. కొంత మంది మాత్రం భూమిపై ఆశ చంపుకోలేక, సాగును వదులుకోలేక సాగు చేస్తూ నష్టపోతున్నారు. ఇది మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్ పరిధిలో ఉన్న రైతులు దుస్థితి. వివరాల్లోకి వెళితే...గిర్మాపూర్ గ్రామ పరిధిలో దాదాపు 15ఏండ్ల క్రితం మూడు క్రషర్‌మిషన్లకు ప్రభుత్వం అనుమతి వచ్చింది. ఈ క్రషర్లకు సమీపంలో దాదాపు 75 ఎకరాల భూమి ఉంది. గ్రామంలోని నిరుపేదలకు చాలా ఏండ్ల క్రితం సాగు చేసుకోవడానికి అప్పటి ప్రభుత్వం అసైన్డ్ చేసింది. అప్పటి నుంచి తరతరాలుగా రైతులు ఆ భూమిని సాగు చేసుకుంటూ బతుకుతున్నారు. క్రషర్ల రాకతో రైతుల బతుకులు మారిపోయాయి.అప్పటి వరకు పంటల పండిన భూమి సాగుకు నిరుపయోగంగా మారిపోవడం ప్రారంభమైంది. సాగు భూమిలోకి మైనింగ్, క్రషర్ల కారణంగా గాలిలోకి ఎగిసిన దుమ్ము పంటలపైకి పడటంతో పంటల దిగుబడి పాలిట శాపంగా మారింది.

### గణనీయంగా తగ్గుతున్న దిగుబడి

పంట వేసిన మొదటి నుంచే దుమ్ము ప్రభావం పడుతుంది. మొలకలు సరిగా రావడం లేదు. భూమిలో అక్కడక్కడ ఎదిగిన మొక్కలతో దిగుబడి గణనీయంగా పడిపోతుంది. సాధారణంగా గిర్మాపూర్ పరిధిలో క్రషర్ల మిషన్ల ప్రభావం లేని భూమిలో ఎకరాలకు 38 నుంచి 40 బస్తాల ధాన్యం పండిచే క్రషర్ల మిషన్లకు సమీపంలో ఉన్న భూమిలో మాత్రం 10 నుంచి 13 బస్తాల కంటే ఎక్కువ ధాన్యం పం డటం లేదు.ఆయా క్రషర్ మిషన్లకు సమీపంలో 25 మందికి రైతులకు 75ఎకరాలు ఉంటే ప్రస్తుతం 10 మంది కంటే ఎక్కువ సాగు చేయడం లేదు. మిగితా వారు అరిచి ఏమి చేయలేక వ్యవసాయాన్ని మానుకున్నారు. కొంత మంది మాత్రమే సాగును వీడటం లేదు. అయితే వారు దిగుబడి తక్కువగా వస్తుండటంతో నష్టాలు చవిచూడాల్సి వస్తుందని వాపోతున్నారు.

### ప్రతి ఏటా నష్టం



క్రషర్ మిషన్ల నుంచి వచ్చే దుమ్ము పూర్తిగా పంటపై పేరుకుపోతుంది. నాకు ఇక్కడ ఐదెకరాలు ఉంది. ప్రతి ఏటా భూమిని సాగు చేస్తూ నష్టపోతున్నాను. నిబంధనలకు విరుద్ధంగా క్రషర్ మిషన్లు నడపటం వల్లే దుమ్ము చెలరేగి పంటలకు నష్ట జరుగుతుంది. క్రషర్ మిషన్ నిర్వాహకులు, అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యా దు చేసినా పట్టించుకోవడం లేదు. దుమ్ముకొట్టుకుపోతున్న పంటను చూస్తే కన్నీరు ఆగడం లేదు. అధికారులు రైతుల బాధలు పట్టించుకొని, న్యాయం చేయాలి.

–వెంకటేశ్ గౌడ్, రైతు, గిర్మాపూర్

## పాఠశాల అభివృద్ధికి చర్యలు



తిరుమలానగర్ జడ్పీ ప్రభుత్వపాఠశాల పేరెంట్స్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ జే.ప్రభుదాస్

కాప్రా, డిసెంబర్ 21: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ తిరుమలానగర్‌లోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల (పేరెంట్స్)కమిటీ సమావేశం శనివారం పాఠశాలలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ జే.ప్రభుదాస్ విచ్చేసి మాట్లాడుతూ తిరుమలానగర్ పాఠశాల అభివృద్ధికోసం అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాలు, వారి ఆరోగ్యం, బాలికల సంరక్షణ, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, పదవ తరగతి విద్యార్థుల మెరుగైన ఫలితాలకోసం తీసుకునే చర్యలపై సమావేశంలో చర్చించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జానకి, కుమారి, దేవి, కవితతో పాటు వుల్లెం బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరా ప్రారంభం



చిలుకానగర్ జీవీపీ పాయింట్ వద్ద కెమెరాను ప్రారంభించిన కార్పొరేటర్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు.

రామంతాపూర్,డిసెంబర్ 21 : చిలుకానగర్ జీవీపీ పాయింట్ వద్ద బీరప్పగడ్డవెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతోఏర్పాటు చేసిన కెమెరాను కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎం హెచో మైత్రి, జగన్,రాచందర్ పాల్గొన్నారు.

## ఘనంగా ఫుడ్ పెస్టివల్

పీర్జాదిగూడ, డిసెంబర్ 21: ఆహార దినోత్సవం పురస్కరించుకుని పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధి మేడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన పౌష్టికాహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి హాజరై ఫుడ్ ఫెస్టివల్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

## మతిస్థిమితంలేని మహిళ అదృశ్యం

జవహర్‌నగర్, డిసెంబర్ 21: మతిస్థిమితంలేని మహిళ అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... కార్పొరేషన్ పరిధి సంతోష్‌నగర్‌లో మాను భరత్, భార్య మమత, కుటుంబ సభ్యులతో కలసి నివసిస్తున్నారు. మమత(45) ఈనెల 20న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. దీంతో మమత ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మచ్చపాండుగౌడ్

కాప్రా, డిసెంబర్ 21: రైతు సంక్షేమ సేవాసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కాప్రాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు మచ్చ పాండుగౌడ్‌ను నియమించారు. ఈమేరకు రైతు సంక్షేమ సేవాసం ఘం రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము ప్రేమసాగర్ యాదవ్ మచ్చ పాండుగౌడ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జిగా తనను నియమించిన అధ్యక్షులు ప్రేమసాగర్ యాదవ్‌కు, సహకరించిన వారందరికీ పాండుగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమ సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొని రైతులకు తనవతు సేవలందిస్తానని మచ్చపాండుగౌడ్ తెలిపారు.

## డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకోవాలి

మేడ్చల్, డిసెంబరు 21: సాంకేతిక యుగంలో డిజిటల్ మార్కెటింగ్‌పై అవగాహన పెంచుకోవాలని డిజిటల్ మార్కెటింగ్ శిక్షకుడు అరకుల లోకేశ్ అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో డిజిటల్ మార్కెటింగ్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ జక్కుల నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకనాథం, ఎంబీఏ హెచ్‌వోడీ నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


**COURT NOTICE**
**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE CUM X ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT: MEDCHAL- ATHVELLY.**
**O.S. No. 646 OF 2023**
**BETWEEN:**
1. Smt. KALIDINDI ANURADHA, W/o. Late K. Madhu,
2. Mr. KALIDINDI GAUTHAM S/o. Late K. Madhu,
3. Smt. KALIDINDI POOJA W/o. Sri. P.Adithya Krishna Varma And D/o. Late.K. Madhu
All are R/o. Plot No.140, NCL Enclave, Petabasheerabad, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist., Telangana 5000 55 ...Plaintiffs
AND
1. All Concerned & others .....Defendants
To,
1. **Defendant No.2** Mr. Anil Kumar, S/o. Not Known R/o. 27-64/12, Road No.2 R.K.Puram, Hyderabad -5000 56.
2. **Defendant No.3** The Tahsildar, Quthbullapur Mandal, Quthbullapur, Medchal-Malkajgiri District, Telangana State.

Whereas the Plaintiffs namely Smt. Kalidindi Anuradha and others have filed the above Suit seeking declaration for declaring them as the legal heirs of Late Kalidindi Madhu before the Hon'ble III Junior Civil Judge , Medchal Malkaigiri District, at: Medchal.
The Hon'ble Court was pleased to order summons to you by way of substituted service/paper publication. Hence you are hereby summoned to appear before the Hon'ble III Addl. Junior Civil Judge cum X Addl. Judicial Magistrate of First Class, At Medchal-Athvelly, court either in person or through an Advocate duly instructed on 07-01-2025 at 10.30 A.M, and further you are hereby directed to file your defense and to produce the relevant documents, otherwise the above suit will be heard and determined in your absence.
Hence this Court Notice.
(BY ORDER OF THE HON'BLE COURT)
**M/s. K. KONDALA RAO**
Advocates
Flat No. 103, Dr. K.L. Rao Residency, Vidyanagar, Hyderabad-500 044. **Mobile No 9848274789**



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA**
**O.S.NO. 882 OF 2022**
**BETWEEN:**
SMT. USHA DEVI BALDWA & Others ...PLAINTIFF
A N D
SRI P. BAL REDDY & Others ...DEFENDANTS
TO
1. SRI P.BAL REDDY, S/o. P.Narsi Reddy, Aged about 66 Years, Occ: Agriculture, R/o. Ankushapur Village, Ghatkesar Mandal, Ranga Reddy District-501 301.
2. SRI P.RAGHAVA REDDY, S/o. P.Narsi Reddy, Aged about 63 Years, Occ: Agriculture, R/o. Ankushapur Village, Ghatkesar Mandal, Ranga Reddy District-501 301.
3. SRI P.DAMODAR REDDY, S/o. P.Yadi Reddy, Aged about 56 Years, Occ: Agriculture, R/o. Ankushapur Village, Ghatkesar Mandal, Ranga Reddy District-501 301.
4. SRI P.VENKAT REDDY, S/o. P.Yadi Reddy, Aged about 52 Years, Occ: Agriculture, R/o. Ankushapur Village, Ghatkesar Mandal, Ranga Reddy District-501 301.
5. SRI CH.MOHAN REDDY, S/o. Raji Reddy, Aged about 70 Years, Occ: Agriculture, R/o. Kondapur Village, Ghatkesar Mandal, Ranga Reddy District-501301.

**NOTICE**
The Plaintiff herein had filed the Suit for Declaration and Consequential Injunction against the Defendants. The Hon'ble Court had ordered for publication of this Notice for appearance of Defendant No.1 to 4 and the matter is posted to 02.01.2025. Therefore, you may appear before the Hon'ble Principal District Judge, Medchal-Malkajgiri District at Kushaiguda on 02.01.2025 at 10:30 A.M. either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.
**[BY ORDER OF THE COURT]**
**For M/s RESU LAW OFFICE,**
Advocates.


## ఏసు క్రీస్తు జీవితం ఆదర్శప్రాయం




క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

రామంతాపూర్,డిసెంబర్ 21 : ప్రేమ, కరుణను నింపిన ఏసు క్రీస్తు జీవితం ఆదర్శ ప్రాయమని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం రామంతాపూర్‌లోని ఏవ్ మారీ స్కూల్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ప్రతిమానవుడిలో ప్రేమ కరుణ, క్షమాగుణం పెంపొందించుకోవాలన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్‌నాయకులు గంధం నాగేశ్వర్ రావు,పసుల ప్రభాకర్‌రెడ్డి,స్కూల్ యజమాన్యం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాసంలో అయ్యప్ప మహాపడి పూజ

మల్కాజిగిరి, డిసెంబర్ 21: బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మర్రి రాజశే ఖర్ రెడ్డి తనయుడు మర్రి ధీరన్‌రెడ్డి మొదటి సారి అయ్యప్ప దీక్ష చేపట్టిన సందర్భంగా శనివారం శ్రీ అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, సతీమణి మమతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ రోడ్డుపై పాదచారుల వంతెన నిర్మించాలి



చైర్మన్ కొండల్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సుబ్రబాత్ టౌన్‌షిప్ ప్రతినిధులు.

ఘట్‌కేసర్,డిసెంబర్21: పోచారం మున్సిపాలిటీ నారపల్లి వద్ద వరంగల్ ప్రధాన రహదారిపై పాదచారుల కోసం వంతెన నిర్మించాలని సుబ్రబాత్ టౌన్‌షిప్ అసోసియేషన్ ప్రతినిధులు చైర్మన్ కొండల్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు.అధ్యక్షుడు బంగారి రాజయ్య ఆధ్వర్యంలో దాదాపు 50 మంది నివాసితులు మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ కలిసి సమస్యలను వివరించారు. కాలనీలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని,ఓపెన్‌జిమ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.గ్రంథాలయం ఏర్పాటు చేయాలని, కాలనీకి మిషన్ భగీరథ నీటిని అందించాలని కోరారు.కోతులు,కుక్కల బెడదను నివారించాలని అన్నారు.

**అయ్యప్ప స్వామికి చైర్మన్ పూజలు**

పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడలో శనివారం జరిగిన అయ్యప్ప స్వామి పూజలో చైర్మన్ బి.కొండల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిచారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు శైలజ,శ్రీలత,మహేష్,బాల్‌రెడ్డి, రవీందర్ గౌడ్,సుదాలక్ష్మి,నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

## కలుషిత నీరు రాకుండా చర్యలు



సాయినగర్‌లో కలుషిత నీటి పైప్‌లైన్‌కు మరమ్మతు పరిశీలిస్తున్న కార్పొరేటర్ శాంతి

రామంతాపూర్,డిసెంబర్ 21 : నాచారం డివిజన్‌లోని సాయినగర్‌లో కలుషిత నీరు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. శనివారం కాలనీ లో పర్యటించి కలుషిత నీరు లీకేజీని గుర్తించి పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టారు.కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ను ప్రజలు కోరారు. చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్,నాయకులు కట్టబుచ్చన్నగౌడ్,విట్టల్ యాదవ్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వినూత్నంగా ఆలోచించాలి

మేడ్చల్, డిసెంబరు 21: సరైన మార్గదర్శకత్వంలో వ్యవస్థాపక సామర్థ్యాల మెరుగుపర్చుకోవచ్చని మల్లారెడ్డి మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత అన్నారు. మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల రోబోకలం సంస్థతో కళాశాల వేదికగా ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో వ్యవస్థాపకత, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి రోబోకలంతో ఒప్పందం చేసుకున్నట్టు తెలిపారు. రోబోకలం డైరెక్టర్ మహ్మద్ సాజిద్ మాట్లాడుతూ విజయవంతమైన సంస్థలను నిర్మించాలంటే వినూత్న ఆలోచనలు, స్థితిస్థాపకత, వ్యూహాత్మక ప్రణాళిక అవసరం అన్నారు. ఈ విషయాలపై విద్యార్థులకు తగిన శిక్షణనిస్తామన్నారు.

## గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్, డిసెంబరు 21: ఐదో తరగతిలో ప్రవేశానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్టు మేడ్చల్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లలిత ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి, దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులు https://tgswreis.Telangana.gov .in లేదా https ://tgcet.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## అభివృద్ధి పనులకు పాలకవర్గం ఆమోదం

మేడ్చల్ రూరల్, డిసెంబర్ 21: గుండ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలు అంశాలపై కౌన్సిల్ సభ్యులు చర్చించి రూ. 1.30కోట్లతో అభివృద్ధి పనులు చేయడానికి ఆమోదించారు. అందులో రూ. 60లక్షల అంచనాతో మున్సిపల్ పరిధి కండ్లకోయలోని గుబ్బ కోల్డ్ స్టోరేజ్ నుంచి గౌడవెల్లి వరకు, గుండ్లపోచంపల్లి మునీరాబాద్ రోడ్డులో సింగిల్ హర్మ్ లైట్లు ఏర్పాటు చేయుటకు గాను తీర్మానించారు.

అదే విధంగా 15వ వార్డులో రూ 18 లక్షలతో తాగునీటి బోర్ల మరమ్మతులు, అదే వార్డులో మరో రూ.18లక్షల అంచనాతో డ్రైనేజ్ మ్యాన్‌హోల్ రిపేర్లు చేయుటకు గాను,మున్సిపల్ వాహనాల రిపేర్లకు గాను రూ.18 లక్షలు, వాటర్ సరఫరా పైపులైను రిపేర్లకు రూ.10 లక్షల అంచనాతో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.


**BEFORE THE SOLI ARBITRATER / ASST. REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR**
**Arbitration case No 298 OF 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
N.Budya and Others ...OPPONENTS
**NOTICE**
5. S.Shaker S/o S.Basappa, Aged: 38 years, Occ:Secondary Grade Teacher,O/o M.P.Upper Primary School at Atkireddypally (V), Keeasra (M), Medchal- Malkajgiri(D). ...Opponents No .all
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **28-12-2024** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
**"BY THE ORDER OF THE ARBITRATOR"**
**Mahabubnagar**
**ABDULKHADER** Advocate
H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli
Mahabubnagar . Cell No.9849894232


## 32 సెల్‌ఫోన్లు రికవరీ

శామీర్‌పేట, డిసెంబర్ 21: సెల్‌ఫోన్స్ దొంగతనాలు, మిస్సింగ్ కేసు ల్లో 32 సెల్‌ఫోన్లను శామీర్‌పేట పోలీస్‌లు రికవరీ చేశారు. శనివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో బాధితులకు అందజేశారు. ఈ మూడు నెల ల కాలంలో పొగొట్టుకున్న, దొంగలించబడిన సెల్ ఫోన్స్‌కు సంబంధించి 52 ఫిర్యాదులు అందగా సీఈఐఆర్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఫిర్యాదులను నమోదు చేసుకున్న పోలీసులు గుర్తించడంలో నిమగ్నమయ్యారు. మొత్తం 32 మొబైల్స్‌ను రికవరీ చేసి శనివారం శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనాథ్, డీఐ గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నేరేడ్‌మెట్, డిసెంబర్ 21: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని మాజీ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు, వికరాబాద్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్ అన్నారు. శనివారం శ్రీ ఫిట్‌ప్రో బ్యాడ్మింటన్ హౌస్‌లో నాగరాజు ఏర్పాటు చేసిన టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం విన్నర్స్ వంశీ, సత్య, రన్నర్స్ ప్రసాద్, శంకర్, మూడో స్థానం నాగబాబు, సాయిరెడ్డికు బహుమతులను అందజేశారు.

## ప్లాట్ నిర్వాసితుల ధర్నా

రామంతాపూర్,డిసెంబర్ 21: అపాట్‌మెంట్స్‌లలో కనీస సౌకర్యాలు కల్పించకుండా విక్రయాలు చేస్తున్నారని ఆరోపిస్తూ నిర్వాసితులు ధర్నా నిర్వహించారు.అక్రమ అనుమతులు పొంది ఉప్పల్ పారిశ్రామిక వాడస్థలాన్ని రెసిడెన్సియల్ జోన్‌గా మార్చి అక్రమ విక్రయాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. నామ మాత్రపు సదుపాయాలతో ప్లాట్లను విక్రయించి కోట్లు దండుకుంటున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు బాధితులు పాల్గొన్నారు.

## కేంద్రహోంమంత్రి దిష్టి బొమ్మ దహనం



కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టి బొమ్మ దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

రామంతాపూర్,డిసెంబర్ 21 : అంబేద్కర్‌ను అవమానించిన కేంద్రహోంమంత్రి అమిషాను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని కోరుతూ శనివారం ఉప్పల్‌లో అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జె. వెంకన్న,అశోక్‌రెడ్డి,నాగరాజు,జంగయ్య,స్వామి,లాలు నర్సింహ,ఉపేందర్ బాలయ్య.ఊర్మిళ, పద్మ,ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఎన్నిక ఏకగ్రీవం

రామంతాపూర్,డిసెంబర్ 21: మేడ్చల్ జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. ఉప్పల్ కల్యాణ పురి మహాత్మాగాంధీ కమ్యునిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా గొంగులూరి వేణుగోపాల్‌శర్మ ప్యానల్ విజయం సాధించింది. ఈయన ప్యానల్‌కు వ్యతిరేకంగా ఎవరూ నామినేషన్ వేయలేదు. ప్రధాన కార్యదర్శిగా తిరుమల్ రెడ్డి,కోశాధికారిగా నాగరాజు, ఏకగ్రీవమయ్యారు.టీటీసీడీఏ పరిశీలకునిగా నరసయ్య,బోడ రవీందర్,ఎన్నికల అధికారిగా కిరణ్‌కుమార్ వ్యవహరించారు. ఈసందర్భంగా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా సంజీవ

ఘట్‌కేసర్‌రూరల్,డిసెంబర్ 21: జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా మేడబోయిన సంజీవ ముదిరాజ్ నియామకం అయ్యారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ శివారెడ్డిగూడకు చెందిన మేడబోయిన సంజీవ ముదిరాజ్ బీసీల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నందున ఆయన సేవలను గుర్తించి ఆ సంఘం మండల అధ్యక్షుడిగా జిల్లా అధ్యక్షుడు గోపు బాలరాజు నియమించగా ఆ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా శనివారం నియామక పత్రం అందజేశారు.



నియామక పత్రం అందుకుంటున్న సంజీవ ముదిరాజ్

## విస్తృత స్థాయిలో పరిశోధనలకు సదస్సులు దోహదం

మేడ్చల్, డిసెంబరు 21 : సాంకేతిక రంగంలో విస్తృత స్థాయిలో పరిశోధనలు జరగడానికి అంతర్జాతీయ స్థాయి సదస్సులు దోహదం చేస్తాయని వేద ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ సుబ్బ రంగయ్య కొప్పరపు అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఇంటిలిజెంట్ సిస్టమ్స్ అండ్ సస్టైనబుల్ కంప్యూటింగ్ అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం వ్యాప్తంగా ఉన్న విద్యా వేత్తలు, పరిశోధకులు, పరిశ్రమల నిపుణులు ఒకే వేదికపైకి రావడం వల్ల పరిజ్ఞానం, సృజనాత్మక ఆలోచనల బదిలీ జరుగుతుందన్నారు. తద్వారా నూతన ఆవిష్కరణలకు అవకాశం ఉంటుందని తెలిపారు. స్థిరమైన కంప్యూటింగ్ రంగంలో సాంకేతికత, సమాజం భవిష్యత్‌ను రూపొందించే రంగాల్లో పురోభివృద్ధి చర్చించడానికి ప్రధాన వేదికగా పని చేస్తుందని తెలిపారు. కంప్యూటర్ టెక్నాలజీల అభివృద్ధి రంగంలో పని చేస్తున్న నిపుణులు, విద్యా వేత్తలు, పరిశోధకుల సహకార వేదికను అందించడమే ఈ సదస్సు లక్ష్యమన్నారు. మల్లారెడ్డి విశ్వ విద్యాలయం వైస్ ఛాన్స్‌లర్, కాన్ఫరెన్స్ చైర్ ప్రొఫెసర్ వీఎస్‌కే రెడ్డి మాట్లాడుతూ యూఎస్‌ఏ, యూకే, స్పెయిన్, పోలాండ్, ఇరాక్, ఒమన్, మలేషియా తదితర దేశాలతో పాటు ఐఐటీ, ఎన్‌ఐటీలు నుంచి 603 పరిశోధన పత్రాలను వచ్చాయని తెలిపారు. ఆవిష్కరణలను పెంపొందించ డానికి, వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు అనుగుణంగా ఇంజినీరింగ్ విద్య నాణ్యతను పెంపొందించడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడుతాయని తెలిపారు. కార్యక్రమంలో కిట్ డీన్, రీసెర్చ్ డాక్టర్ సురేశ్ చంద్ర సత్పతి, రిజిస్ట్రార్ డాక్టర్ సుధీర్ కుమార్, ఆర్ అండ్ డీ డైరెక్టర్ శేషతల్ప సాయి, ఆర్గనైజింగ్ చైర్ డాక్టర్ జీఎస్ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.


**SECTION XII A**
**IN THE SUPREME COURT OF INDIA CIVIL APPELLATE JURISDICTION**
**SPECIAL LEAVE PETITION (CIVIL) No(s) 21971-21972 OF 2023**
**WITH PRAYER FOR INTERIM RELIEF**
VIJAYA GEETA Petitioner(s)/Appellant(s)
VERSUS
R LAKSHMI AND OTHERS Respondent(s)
**TO,**

| | |
|---|---|
| **1 R. LAKSHMI W/o. R. SHIVPAL, HOUSEWIFE H.No. 12-142, SATYA, ALWAL MALKAJGIRI, MANDAL, DISTRICT- RANGAREDDI, TELANGANA** | **PID: 276671/2024 FOR R[1] IN SLP(C) NO.21971-21972/2023 (SEC XII-A)** |
| **2 V. BHARATAMMA W/o. RAM REDDY, HOUSEWIFE H.No. 2-97, POTHARAM VILLAGE, SHAMIRPET MANDAL, DISTRICT- RANGAREDDI, TELANGANA** | **PID: 276672/2024 FOR R[2] IN SLP(C) NO.21971-21972/2023 (SEC XII-A)** |
| **3 V. RAMAKRISHNA REDDY S/o. M. RAM REDDY, AGRICULTURE H.No. 2-97, POTHARAM VILLAGE, SHAMIRPET MANDAL, DISTRICT- RANGAREDDI, TELANGANA** | **PID: 276673/2024 FOR R[3] IN SLP(C) NO.21971-21972/2023 (SEC XII-A)** |
| **4 R. SUDARSHAN S/0 R. LINGAIAH, BUSINESS 1-24-133/1, FIRST FLOOR, INDIRA NAGAR, POTHUNTER, DISTRICT- SECUNDERABAD, TELANGANA** | **PID: 276674/2024 FOR R[4] IN SLP(C) NO.21971-21972/2023 (SEC XII-A)** |

WHEREAS the Petition for Special Leave to Appeal with prayer for interim relief above mentioned (copy enclosed) filed in the Registry by Mr. D. ABHINAV RAO, Advocate on behalf of the Petitioner(s) above named was listed for hearing before this Court on 18th September, 2023, when the Court was pleased to pass the following order-

**"Delay condoned. Issue notice, returnable in four weeks. Till the next date of hearing, the trial Court shall not proceed in the suit."**

AND WHEREAS, the matter above-mentioned was listed before Ld. Registrar's Corti on 06th December, 2024, When the following order was passed:-

**"Respondent no.5 is granted four weeks' time for filing counter affidavit. Ld. Counsel for the petitioner has filed application seeking substituted service in respect of respondent nos. 1 to 4. Same is allowed. Proof of publication be filed within four weeks of such publication. List again on 04.03.2025."**

NOW, THEREFORE, TAKE NOTICE that the above petition with prayer for interim will be posted for hearing before this Court in due course and you may enter appearance before this Court either in person or through an advocate on record of this Court duly appointed by you in that behalf within 30 days from the date of service of notice.You may thereafter show cause to the Court on the day that may subsequently be specified as to why delay in filing SLP delay in filing SLP be not condoned and Special Leave Petition and interim relief as prayed be not granted and the resultant appeal be not allowed.

Take Further Notice that the prayer for interim relief after notice will also be listed before the Court in due course.

You may file your affidavit in opposition to the petition as provided under Rule 14(1) of Order XXI, S.C.R.2013 within 30 days from the date of receipt of notice or not later than 2 weeks before the date appointed for hearing, whichever be earlier, but shall do so only by setting out the grounds in opposition to the questions of law or grounds set out In the SLPs and may produce such pleadings and documents filed before the Court/Tribunal against whose order the SLP is filed and shall also set out the grounds for not granting interim order or for vacating interim order if already granted.

TAKE FURTHER NOTICE that if you fail to enter appearance as aforesaid, no further notice shall be given to you even after the grant of special leave for hearing of the resultant appeal and the matter above mentioned shall be disposed of in your absence.

**Important Notice**
**LEGAL AID**
(1) Legal Services of an advocate is provided by the Supreme Court Legal Services Committee and the Supreme Court Middle Income Group Legal Aid Society to eligible litigants.
For further information, please contact the Secretary, Supreme Court Legal Services Committee or the Member Secretary, Supreme Court Middle Income Group Legal Aid Society, 107-108, Lawyers' Chambers, R.K. Jain Block - Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Delhi-110001 (Tel Nos. 011-23116353,23116354 (Additional Building Complex) and 011-23381257 (Front Office))

**MEDIATION**
(2) The facility of amicable settlement of disputes by trained mediators in cases pending in the Supreme Court is now available in the Supreme Court.
For further information, please contact the Coordinator, Supreme Court Mediation Centre, 109, Lawyers' Chambers, R.K. Jain Block - Near Post Office, Supreme Court Compound, Tilak Marg, New Dellti-110001 (Tel Nu. 011-23071432)

**Dated :09th December, 2024 ASSISTANT REGISTRAR**